aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610




నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
మంగళవారం
25-08-2026 సంపుటి : 01 సంచిక :154 పేజీలు : 08 వెల :₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com




## యూపీఐ సేవలకు పదేళ్లు..

- పదేళ్లలో 13 వేల రెట్లు పెరిగిన లావాదేవీల సంఖ్య
- 44 బ్యాంకుల నుంచి 741 బ్యాంకులకు విస్తరించిన సేవలు
- రోజుకు సగటున 66 కోట్ల యూపీఐ ట్రాన్సాక్షన్లు
- 11 దేశాల్లో విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ
- ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా యూపీఐ
- దేశీయ డిజిటల్ పేమెంట్స్‌లో 84 శాతం వాటాతో యూపీఐ ఆధిపత్యం
- రూ.314 లక్షల కోట్లకు చేరిన వార్షిక లావాదేవీల విలువ
- బ్యాంకింగ్ రంగ అభివృద్ధితో యూపీఐ వృద్ధికి ఊతం
- భారత ఫిన్‌టెక్ విప్లవానికి వెన్నెముకగా నిలిచిన యూపీఐ

03

యూపీఐకి పదేళ్లు పూర్తయ్యే నాటికి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది. 2016లో కేవలం 90 వేల లావాదేవీలతో ప్రారంభమైన యూపీఐ, 2026 నాటికి రోజుకు సగటున 66 కోట్ల లావాదేవీలు నిర్వహించే స్థాయికి ఎదిగి, దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారింది.



03

## ఢిల్లీలో దంచికొట్టిన వాన

- 26 విమానాలు రద్దు
- 15 విమానాలు దారి మళ్లింపు
- 397 విమానాల రాకపోకలు ఆలస్యం
- చెరువులను తలపిస్తున్న రహదారులు
- కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర భారత్‌కి భారీ వర్ష సూచన

# ఇది మోడీ కుట్రే


### అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై కేంద్రంపై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు

- గుజరాత్ సీఎంకు అనుమతి.. తెలంగాణ సీఎంకు ఎందుకు లేదని ప్రశ్న
- ప్రధాని మోడీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- తెలంగాణ ప్రజలను అవమానించినట్టేనని కేంద్రంపై ఆగ్రహం
- విద్య, క్రీడల పెట్టుబడుల కోసమే అమెరికా పర్యటన ప్రణాళిక అన్న సీఎం
- రాజకీయ కారణాలేమిటో కేంద్రం స్పష్టం చేయాలని డిమాండ్
- విదేశాంగ శాఖ నిర్ణయంపై పార్లమెంటులో పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం
- 'తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోలేరు' అంటూ కేంద్రానికి సీఎం హెచ్చరిక
- గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్ ప్రచారం కోసమే విదేశీ పర్యటనలని వివరణ
- కేంద్ర వైఖరి రాష్ట్ర--కేంద్ర సంబంధాలకు విరుద్ధమని రేవంత్ ఆరోపణ
- తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రం వైపా.. గుజరాత్ వైపా తేల్చుకోవాలని సవాల్
- 'నా పర్యటనను ఆపగలరు.. తెలంగాణ లక్ష్యాన్ని కాదు' అంటూ సీఎం స్పష్టం

అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రికి అనుమతి ఇచ్చి తెలంగాణ సీఎంకు నిరాకరించడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని మండిపడిన ఆయన, ప్రధాని మోడీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శిస్తూ ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తామని హెచ్చరించారు.

03







## రెండు రోజులు అతిభారీ వర్షాలు

- తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్
- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

హైదరాబాద్ ఆగస్టు 25 (మహాప్రభ)
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు మళ్లీ ఊపందుకున్నాయి. రానున్న రెండు రోజుల పాటు (ఆగస్టు 24, 25 తేదీల్లో) రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ సూచన ప్రకారం, సోమవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

-మిగతా 3 లో



03

## మణిపూర్‌లో కాల్పులు..

- కాంగ్‌పోక్పి జిల్లాలో మళ్లీ భగ్గుమన్న హింస
- నాగా తెగలకు చెందిన ఇళ్లపై దుండగుల దాడులు
- పలు గ్రామాల్లో ఇళ్లకు నిప్పు.. ఒక ఇంటి కూల్చివేత
- ఘటనాస్థలికి చేరుకున్న భద్రతా దళాలపై కాల్పులు
- సీఆర్‌పీఎఫ్ జవాన్ కాలికి బుల్లెట్ గాయం
- తెల్లవారుజామున ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సేనాపతి ప్రాంతం
- తఫౌ కుకి, పూబా గ్రామాల్లో ఆస్తుల ధ్వంసం

## ఎన్నికల్లో నేనే విన్నర్



03

- కొలత్తూర్ ఫలితంపై స్టాలిన్ సవాల్
- ఈవీఎంలు, వీవీప్యాట్లలో లోపాలపై హైకోర్టులో పిటిషన్
- ప్రత్యర్థి గెలుపును చెల్లనిదిగా ప్రకటించాలని విజ్ఞప్తి
- తననే విజేతగా ప్రకటించాలని డీఎంకే అధినేత అభ్యర్థన
- 286 ఈవీఎంల పూర్తి పరిశీలనకు ఆదేశాలివ్వాలని కోర్టును ఆశ్రయం
- వీవీప్యాట్ స్లిప్పుల 100 శాతం లెక్కింపుపై పట్టుబట్టిన స్టాలిన్
- రెండు పోలింగ్ కేంద్రాల్లో వీవీప్యాట్ లోపాలు బయటపడ్డాయని వ్యాఖ్య
- ఎన్నికల అధికారి ఉత్తర్వులపై కూడా న్యాయపోరాటం
- కొలత్తూర్ ఎన్నికల ఫలితంపై రాజకీయంగా ఆసక్తి రేకెత్తిస్తున్న వివాదం

## 19 ఏళ్లకే 'మిస్ యూనివర్స్ ఇండియా' కిరీటం..




- 52 మంది పోటీదారులను అధిగమించి విజేతగా నిలిచిన కజియా
- మిస్ యూనివర్స్ ఇండియా కిరీటం గెలిచిన తొలి కేరళ యువతిగా రికార్డు
- జైపూర్ గ్రాండ్ ఫినాలేలో అందం, తెలివితేటలతో జడ్జీలను ఆకట్టుకున్న 19 ఏళ్ల భామ
- మూడేళ్ల కలను నిజం చేసుకున్న కజియా లిజ్ మెజో
- మాజీ విజేత మానికా విశ్వకర్మ చేతుల మీదుగా కిరీట ప్రదానం
- సుస్మితా సేన్, ఊర్వశి రౌతేలా తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహారం
- కిరీటాన్ని కేరళకు తీసుకెళ్తున్నందుకు ఆనందం వ్యక్తం చేసిన విజేత
- నవంబర్‌లో జరగనున్న 75వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం
- అందాల వేదికపై మెరిసిన కేరళ కుట్టి

03




## సెప్టెంబర్ 5న యువత భారీ ప్రదర్శన

- ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ
- సీజేపీ జాతీయ వర్కింగ్ కమిటీ పిలుపు
- పాల్గొననున్న మృతి చెందిన నీట్ విద్యార్థుల కుటుంబాలు, పోలీసు దౌర్జన్య బాధితులు
- దేశ యువతకు జులై 25న ఇచ్చిన హామీల అమలులో కేంద్రం విఫలంపై ఆగ్రహం

న్యూఢిల్లీ ఆగస్టు 25 (మహాప్రభ)
దేశ యువతకు జులై 25న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సెప్టెంబర్ 5న న్యూఢిల్లీలో శాంతియుత నిరసనకు పిలుపునిచ్చింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ నిర్వహిం చనున్నట్టు సీజేపీ జాతీయ

-మిగతా 3 లో

# ఫీజు రీయింబర్స్మెంట్ పై బీజేపీ డ్రామాలు



### చేతనైతే ఢిల్లీ నుంచి తెలంగాణకు నిధులు తీసుకురావాలి

- రామచంద్రరావు తన ఉనికి కాపాడుకునేందుకే దీక్షల డ్రామాలు
- పాత బకాయిలను క్లియర్ చేస్తున్నాం
- ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్వాన్స్ పేమెంట్లు
- హాస్టళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ఆగస్టు 25 (మహాప్రభ)
బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టిన వెంటనే ఆ పార్టీలో లొల్లులు ఎక్కువయ్యాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తన ఉనికిని కాపాడుకునేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు ఫీజు రీయింబర్స్మెంట్ పై దీక్షల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. చిగురు మామిడి మండలం నవాబ్ పేటలో నిర్వహించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న --- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీజేపీ నేతలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం

-మిగతా 3 లో



## సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ

- వర్షాకాల సమావేశాలు
- నియోజకవర్గాలపై సీఎం రేవంత్ ఫోకస్
- బిఎసి భేటీలో పనిదినాలపై నిర్ణయం
- విపక్షాల అస్త్రాలతో వేడెక్కనున్న సభ

హైదరాబాద్ ఆగస్టు 25 (మహాప్రభ)
తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి రోజులు దగ్గరపడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నడుమ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టండి..

-మిగతా 3 లో

# దేశంలో మండుతున్న ఉల్లి ధరలు..

## నియంత్రణకు కేంద్రం చర్యలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
దేశవ్యాప్తంగా ఉల్లిగడ్డ ధరల అమాంతం పెరిగిపోయాయి. ఉల్లిధర వింటే సామాన్యుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. దాంతో ఉల్లిగడ్డ ధరలను అదుపులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇందులోభాగంగా బఫర్ నిల్వను ఉల్లిధర అధికంగా ఉన్న ప్రధాన నగరాలకు తరలిస్తోంది. ఇందుకోసం 'కందా ఎక్స్‌ప్రెస్ ' ల పేరుతో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఇవాళ్టి నుంచే ఈ రైళ్ల సేవలు ప్రారంభమయ్యాయి.శనివారం నాటికి దేశంలో ఉల్లి సగటు రిటైల్ ధర కిలోకు రూ.42 కి చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఇది దాదాపు 45 శాతం, గత నెలతో పోలిస్తే 19 శాతం అధికం. ముఖ్యంగా ఢిల్లీలో కిలో ఉల్లి ధర రూ.65 కి చేరగా (గత ఏడాది ఇదే సమయానికి రూ.35 ఉంది).. చెన్నైలో రూ.58 కి (గత ఏడాది రూ.33 ఉంది) విక్రయిస్తున్నారు. కేరళ, అసోం రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా ఉల్లిగడ్డ ధరలు గణనీయంగా పెరిగాయి. దేశంలోనే అతిపెద్ద ఉల్లి ఉత్పత్తిదారు అయిన మహారాష్ట్రలో ఈసారి ఖరీఫ్ పంట దిగుబడి 5 నుంచి 7 శాతం వరకు తగ్గడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పంట సాగు విస్తీర్ణం తగ్గడం, రుతుపవనాలు ఆలస్యం కావడం వంటివి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. పాత నిల్వలు అడుగంటి కొత్త పంట మార్కెట్లోకి రావడానికి మధ్య ఏర్పడిన ఈ అంతరం కూడా ధరల పెరుగుదలకు దోహదపడింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతం నుంచి ఢిల్లీ, చెన్నై, కొచ్చి, గువహాటి వంటి నగరాలకు ప్రత్యేక రైళ్ల ద్వారా ఉల్లిని తరలించనున్నారు. వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే ఈ ప్రణాళికను ధృవీకరించారు. అధిక ధరలున్న మార్కెట్లలో సరఫరా పెంచి, ధరలు మరింత పెరగకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టంచేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నాఫెడ్ , ఎన్‌సీసీఎఫ్ సంస్థలు సుమారు 1.2 లక్షల టన్నుల ఉల్లిని సేకరించాయని, ప్రభుత్వంతోపాటు రైతుల వద్ద కూడా తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. కాగా, 'ధరల స్థిరీకరణ నిధి' కింద ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టడం కొత్తేమీ కాదు. గతంలో 2024 అక్టోబర్‌లోనూ ఉల్లి ధరల నియంత్రణకు ఇలాంటి ప్రత్యేక రైళ్లనే వినియోగించారు. ఉల్లితోపాటు చక్కెర ధరలు కూడా పెరిగినప్పటికీ (లూజ్ చక్కెర కిలో రూ. 62.5) దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నాయని ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొన్నది.

# 28 ఏండ్ల నాటి కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై విచారణ పునఃప్రారంభం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
కశ్మీర్ లోయలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్నప్పుడు జరిగిన చారిత్రక నేరాలకు సంబంధించిన కేసులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని తిరిగి విచారణ చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై కూడా దృష్టిపెట్టింది స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ . ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించి అనుమానితులను విచారిస్తూ ఆధారాలను సేకరిస్తుంది ఎస్ఐఏ. అంతేకాదు ఇతర ప్రముఖ హత్య కేసులపై కూడా తిరిగి విచారణ చేపడుతుంది ఎస్ఐఏ. ఈ కేసుల విచారణ నిమిత్తం ఎస్ఐఏ బృందం ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సోదాలు చేపట్టింది.



**23 మంది పండిట్ల ఊచకోత**
1998, జనవరి 25న గందర్బల్ జిల్లాలోని వంధామా గ్రామంలో కశ్మీరీ పండిట్ కుటుంబాల ఇళ్లలోకి ఉగ్రవాదులు ఆయుధాలతో చొరబడ్డారు. తొమ్మిది మంది మహిళలు, నలుగు పిల్లలతో సహా మొత్తం 23 మందిని కాల్చి చంపారు. ఈ ఘటన రంజాన్ నెలలోని పవిత్ర రోజుల్లో ఒకటైన షబ్ ఎ ఖద్ర్ రాత్రి, గణతంత్ర దినోత్సవానికి ఒకరోజుముందు జరిగింది. ఈ కేసు సుమారు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉంది. అదేవిధంగా ఉగ్రవాదులు 1989, సెప్టెంబర్‌లో అప్పటి జమ్మూ కశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు అయిన కశ్మీరీ పండిట్ టీకా లాల్ టప్లూను కాల్చిచంపారు. జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ ఉగ్రవాది మక్బూల్ భట్‌కు మరణశిక్ష విధించిన జస్టిస్ నీలకంఠ గంజూను 1989, నవంబర్ 4న హత్య చేశారు. వీటితో పాటు1990లో జరిగిన నర్సు సరళా భట్, రచయిత సర్వానంద్ కౌల్ ప్రేమి, అతని కుమారుడు వీరేందర్ కౌల్‌ల హత్య కేసులపై కూడా ఎస్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులకు సంబంధించి బతికి ఉన్న అనుమానితులు, ఉగ్రవాదులకు సహాయం చేసినవారిని గుర్తించడంలో సహాయపడే ఆధారాలను సేకరిస్తుంది.

# పాకిస్థాన్‌కు టర్కీ సైనిక విమానాలు.. ఆయుధాలు తరలిస్తున్నారా?

-మూడు రోజులుగా వరుసగా రాకపోకలు..
-డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల తరలింపుపై అనుమానాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
పాకిస్థాన్, టర్కీ ల మధ్య మూడు రోజులు కొనసాగిన సైనిక కదలికలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కేవలం 60 గంటల వ్యవధిలో టర్కీకి చెందిన పలు జ-130 హెర్క్యులస్ సైనిక రవాణా విమానాలు పాకిస్థాన్‌లో పదేపదే ల్యాండ్ అయ్యాయి. ఆగస్టు 19 నుంచి 21 మధ్య ఈ విమానాలు రావల్పిండి సమీపంలోని నూర్ ఖాన్, కరాచీలోని మస్రూర్ వైమానిక స్థావరాలకు పలుమార్లు వచ్చి వెళ్లినట్టు తెలిసింది. ఇంత తక్కువ సమయంలో, ఇంత తరచుగా సైనిక విమానాలు రాకపోకలు సాగించడం అసాధారణమని నిపుణులు అంటున్నారు.నిఘా వర్గాల నుంచి అందిన నివేదికల ప్రకారం.. ఈ విమానాల ద్వారా పాకిస్థాన్‌కు భారీ స్థాయిలో డ్రోన్లు, వాటికి సంబంధించిన వ్యవస్థలను టర్కీ సరఫరా చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. డ్రోన్లతోపాటు హెచ్‌క్యూ-సిరీస్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను కూడా తరలించి ఉండే అవకాశాలున్నాయని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇదే సమయంలో ఝూఖ్ఫీ 526 కాల్‌సైన్‌తో గుర్తించిన టర్కీకి చెందిన మరో ా400వీ సైనిక విమానం మురిద్ స్థావరంలో కనిపించినట్లు తెలిసింది. ఆసక్తికరంగా టర్కీ విమానాలు కార్యకలాపాలు సాగించిన అదే సమయంలో, అవే వైమానిక స్థావరాల్లో చైనా సైనిక రవాణా విమానాలు కూడా సంచరించినట్లు భద్రతావర్గాలు గుర్తించాయి. టర్కీ, పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారంలో భాగంగానే ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో టర్కీ నుంచి పాకిస్థాన్ 'బైరక్తార్' డ్రోన్లను కొనుగోలు చేసింది. ఇటీవల ఆగస్టు 7న పాకిస్థాన్, టర్కీ, సౌదీ అరేబియాల మధ్య 'మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం' కూడా కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం.. మూడు దేశాల్లో ఏ ఒక్కరిపై దాడి జరిగినా, మిగతా రెండు దేశాలపై జరిగినట్టుగా భావిస్తారు. అయితే ఈ విమానాల్లో ఏముందనే దానిపై టర్కీగానీ, పాకిస్థాన్‌గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కేవలం విమానాల కదలికలు, నిఘా వర్గాల అంచనాల ఆధారంగానే ఈ నివేదికలు వెలువడుతున్నాయి. వ్యూహాత్మక సమీకరణాలు మారుతున్న తరుణంలో ఈ పరిణామాలు ఈ ప్రాంతంలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# ఫార్చునర్‌లో వచ్చి.. పారిశుద్ధ్య పనులు

### ఆర్థికంగా ఎదిగినా.. వృత్తి పట్ల నిబద్ధత




**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
రోడ్లు ఊడ్చే పారిశుద్ధ్య కార్మికుడు అత్యంత ఖరీదైన టొయోటా ఫార్చ్యూనర్ కారులో వస్తే ఎలా ఉంటుంది? కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలో ఓ పారిశుద్ధ్య కార్మికుడు నిజంగానే ఫార్చ్యూనర్ కారులో వస్తూ..రోజూ రోడ్లు, వీధులు ఊడుస్తున్నాడు. బంత్వాల్‌కు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు శేషప్ప ప్రతి రోజూ తన ఫార్చ్యూనర్ కారును స్వయంగా నడుపుకుంటూ బీసీ రోడ్ మార్కెట్‌కు వెళ్తాడు. అక్కడ కారును పార్కింగ్ చేసి, కిందకి దిగి..తన చీపురును అందుకొని రోజువారీ పారిశుద్ధ్య పనులు ప్రారంభిస్తాడు.తన పనులన్నీ పూర్తిచేసుకున్న తర్వాత అదే వాహనంలో ఇంటికి తిరిగివెళ్తాడు. ఓ మామూలు కార్మికుడు విలాసవంతమైన వాహనంలో రావటం వార్తల్లో నిలిచింది. ఆర్థికంగా బాగా స్థిరపడినప్పటికీ తన వృత్తి పట్ల అతడు కొనసాగిస్తున్న నిబద్ధతను ఇది తెలియజేస్తున్నది. శేషప్ప తన వృత్తి జీవితాన్ని రోజుకు కేవలం రూ.50 సంపాదనతో మొదలుపెట్టాడట. గత మూడు దశాబ్దాలుగా అతడు అనేక ఉద్యోగాలు చేస్తూ, క్రమంగా తన ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకున్నాడు.

# సెప్టెంబర్ 11న బ్యాంకింగ్ ఉద్యోగుల సమ్మె



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
ప్రభుత్వరంగ బ్యాంకిం గ్ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. ఐదు రోజుల పనిదినాలు, ఇతర డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11న సమ్మె చేయనున్నట్టు బ్యాంకింగ్ ఉద్యోగుల సంఘం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ప్రకటించింది. ఐదు రోజుల పని దినాలపై కొన్నేండ్లుగా ఉన్న డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదని, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు, పెన్షన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను నెరవేర్చాలనే డిమాండ్‌తో సమ్మె చేయాలని నిర్ణయించినట్టు యూఎఫ్‌బీయూ వెల్లడించింది. దీం తో వరుసగా బ్యాంకులకు నాలుగు రోజులపాటు సెలవు రానున్నది. సెప్టెంబర్ 11న ఉద్యోగుల సమ్మెతోపాటు ఆ మరుసటి రోజు రెండో శనివారం, ఆ తర్వాత ఆదివారం, సోమవారం వినాయక చవితి కావడంతో వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడనున్నది. దీంతోపాటు సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజులపాటు దేశవ్యాప్త సమ్మె చేయనున్నట్టు ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి.

# తమిళనాడు ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం విజయ్



**చెన్నై: ఆగస్టు 25 (మహాప్రభ)**
ఆదాయం రూ. 2.5 లక్షల్లోపు ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ సోమవారం అసెంబ్లీలో ప్రటించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 'అన్నపూర్ణి సూపర్-6' పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ నుంచి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మూడు ఎల్‌పీజీ సిలిండర్ల ఖర్చును ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. దీంతో ప్రభుత్వంపై సుమారు రూ. 4000 కోట్ల భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడి, సిలిండర్ల ధరలు పెరిగాయి. దీంతో కుటుంబాలపై ఆర్థిక భారం పడిందని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గడ్డు పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజలపై భారం తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.ట్రాన్స్‌జెండర్లకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మహిళలకు 'వెట్రి పయన తిట్టం' పథకాన్ని కూడా అమలు చేస్తామన్ని సీఎం విజయ్ అన్నారు. ఈ పథకం కింద మహిళలు ఆర్డినరీ బస్సుల్లోనే కాకుండా ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ సర్వీసుల్లో కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. దీనివల్ల మహిళలకు ప్రయాణ స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుందని సీఎం తెలిపారు. తమిళనాడులోని ఏ ప్రాంతంలో నివసిస్తున్న ఏ మహిళ కూడా ప్రయాణ చార్జీల కారణంగా తన అవకాశాలను కోల్పోకూడదనే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ పథకాన్ని గాంధీ జయంతి అక్టోబర్ 2 నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకాల వల్ల సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

# బిచ్చమెత్తి 30 బస్తాల డబ్బు కూడబెట్టింది.. అనుభవించకుండానే కన్నుమూసింది..!



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
కర్ణాటక లో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. జీవితమంతా భిక్షాటన చేస్తూ గడిపిన ఓ 68 ఏళ్ల మహిళ ఇంట్లో రూ.8.40 లక్షల నగదు బయటపడింది. ఆమె మొత్తం 30 కి పైగా బస్తాల్లో నోట్ల ను, నాణేల ను దాచిపెట్టింది. అయితే ఆ డబ్బును ఆమె ఉపయోగించుకోకుండానే కన్నుమూసింది. మాండ్య లో ఇటీవల ఈ ఘటన వెలుగుచూసింది.వివరాల్లోకి వెళ్తే.. మాండ్యకు చెందిన హూర్ వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. ఆమె మరణించిన తర్వాత స్థానికులు ఆమె ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తాల్లో పెద్ద మొత్తంలో నగదు కనిపించింది. రూ.10, రూ.20, రూ.50 నోట్లు భారీగా ఉన్నాయి. వేల సంఖ్యలో నాణేలు కూడా బయటపడ్డాయి. హూర్ తన సోదరితో కలిసి అద్దె ఇంట్లో ఉండేవారు. ఆమె సోదరి రెండేళ్ల క్రితమే చనిపోయారు. ఇద్దరికీ వివాహం కాలేదు. హూర్ జీవితమంతా భిక్షాటన చేస్తూ వచ్చినట్లు స్థానికులు తెలిపారు. బస్తాల్లో ఉన్న నగదును స్థానికులు బయటకు తీసి లెక్కించారు. మొత్తం రూ.8.40 లక్షలు ఉన్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఆమె ఇంట్లో దొరికిన నగదును హూర్ సోదరులకు అప్పగించారు. ఒక సోదరుడు రూ.6 లక్షలు తీసుకోగా.. మరో సోదరుడికి రూ.2.40 లక్షలు దక్కాయి. ఆ మొత్తాన్ని ఆయన మసీదుకు విరాళంగా ఇచ్చారు.

# కేంద్ర మంత్రుల ఇండ్ల రిపేర్లకు 92 కోట్లు

### -2014-15తో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ




**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (మహాప్రభ)**
: ఢిల్లీలోని టూలియన్స్ బంగ్లా జోన్‌లో ఉన్న కేంద్ర మంత్రుల అధికారిక నివాసాల పునరుద్ధరణ, ఫర్నీషింగ్, మరమ్మతుల కోసం 2025-26 వార్షిక వ్యయం రికార్డు స్థాయిలో రూ. 92.35 కోట్లకు పెరిగింది. 2014-15లో వెచ్చించిన రూ. 27.47 కోట్లతో పోలిస్తే ఇది మూడు రెట్లు ఎక్కువ. మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ బాధ్యతలు చూసే సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా 2014-15, 2025-26 మధ్య ఈ పనుల కోసం ప్రభుత్వం రూ. 547.68 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానమిచ్చింది.ద్రవ్యోల్బణం, మధ్య ఢిల్లీలోని విశాలమైన ప్రాంగణాల్లో విస్తరించి ఉన్న ఈ పాత భవనాల నిర్వహణ వ్యయం పెరగడం వంటి కారణాల వల్ల 2025-26 నాటి వ్యయం 2014 తర్వాత అత్యధికంగా మారిందని అధికారులు తెలిపారు.

**విపక్షాల ఆగ్రహం**
ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ప్రభుత్వ పాఠశాలల అవసరాలు వంటి సమస్యల నడుమ కేంద్ర మంత్రుల అధికారిక నివాసాల నిర్వహణ కోసం రూ. 92.35 కోట్లు ఖర్చు చేయడాన్ని కాంగ్రెస్, సీజేపీ, ఆప్ తప్పుబట్టాయి. 'మీ విలాసవంతమైన ఇండ్లను బాగుచేయడం ఆపి పాఠశాలలను బాగుచేయండి' అని సీజేపీ ఎక్స్ పోస్ట్‌లో వ్యాఖ్యానించింది. మంత్రుల భవనాల పునరుద్ధరణ, ఫర్నీషింగ్‌పై జరుగుతున్న అధిక వ్యయాన్ని కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్‌పర్సన్ సుప్రియా శ్రీనాథ్ విమర్శించారు.

# యూపీఐ సేవలకు పదేళ్లు..

- పదేళ్లలో 13 వేల రెట్లు పెరిగిన లావాదేవీల సంఖ్య
- 44 బ్యాంకుల నుంచి 741 బ్యాంకులకు విస్తరించిన సేవలు
- రోజుకు సగటున 66 కోట్ల యూపీఐ ట్రాన్సాక్షన్లు
- 11 దేశాల్లో విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ
- ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ పేమెంట్ సిస్టమ్‌గా యూపీఐ
- దేశీయ డిజిటల్ పేమెంట్స్‌లో 84 శాతం వాటాతో యూపీఐ ఆధిపత్యం
- రూ.314 లక్షల కోట్లకు చేరిన వార్షిక లావాదేవీల విలువ
- బ్యాంకింగ్ రంగ అభివృద్ధితో యూపీఐ వృద్ధికి ఊతం
- భారత ఫిన్‌టెక్ విప్లవానికి వెన్నెముకగా నిలిచిన యూపీఐ




న్యూఢిల్లీ

యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చి పదేళ్లు అవుతోంది. 2016, ఆగస్టు 25వ తేదీన యూపీఐ లావాదేవీలను ప్రభుత్వం లాంచ్ చేసింది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో.. యూపీఐ దశాబ్ద కాలాన్ని అందుకున్నది. దేశీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను బలోపేతం చేయడం యూపీఐ విధానం వెన్నుముకగా నిలుస్తోంది. 2016-17లో 1.78 కోట్లుగా ఉన్న వార్షిక యూపీఐ ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ .,. 2025-26 నాటికి 24,162 కోట్లకు చేరుకున్నది. దాదాపు 13 వేల రెట్లు లావాదేవీల సంఖ్య పెరిగిపోయిందని ఆర్థిక శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. అయితే ఇదే సమయంలో.. ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ 0.07 నుంచి 314 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ట్రాన్‌జాక్షన్ వాల్యూ సుమారు 4వేల రెట్లు అధికంగా పెరిగినట్లు అంచనా వేశారు.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసీఐ)ని 2016లో లాంచ్ చేశారు. ఆర్బీఐ ఆధీనంలో ఎన్పీసీఐ పనిచేస్తుంది.ఇక భారతీయ డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలో యూపీఐ ఓ ప్రత్యేక పేమెంట్ వ్యవస్థగా గుర్తింపు పొందింది. ట్రాన్‌జాక్షన్ వాల్యూమ్ 188 శాతం, ట్రాన్‌జాక్షన్ వాల్యూ 155 శాతం పెరిగినట్లు సీఏజీఆర్ ప్రకారం తెలిసింది. బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా ప్రదర్శించడం వల్ల యూపీఐ వ్యవస్థ కూడా వృద్ధి చెందినట్లు తెలుస్తోంది. 2016లో యూపీఐ సేవలను కేవలం 44 బ్యాంకులు మాత్రమే ప్రారంభించాయని, కానీ జూలై 2026 నాటికి ఆ సంఖ్య 741కు చేరినట్లు తెలిసింది. 2026లో యూపీఐ ద్వారా సగటున రోజుకు సుమారు 66 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. భారత డిజిటల్ పేమెంట్స్‌లో 2025-26 సీజన్‌కు యూపీఐ షేర్ 84 శాతంగా నిలిచింది. యూపీఐ విధానం ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైం పేమెంట్ సిస్టమ్‌గా గుర్తింపు పొందినట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి పేర్కొన్నది. ప్రస్తుతం యూపీఐ ప్లాట్‌ఫామ్ 11 దేశాల్లో ఆపరేషన్‌లో ఉన్నది. యూఏఈ, ఫ్రాన్స్, భూటాన్, శ్రీలంక, నేపాల్, సింగపూర్, మారిషెస్, ఖతార్, కంబోడియా, గ్రీస్, మాల్దీవులు ఈ విధానాన్ని వినియోగిస్తున్నాయి. 2016 ఆగస్టు నెలలో యూపీఐ ద్వారా 90 వేల లావాదేవీలు జరిగాయి. ఇక 2026 మే నెలలో లావాదేవీల సంఖ్య సగటున 2300 కోట్లకు పెరిగినట్లు అంచనా వేశారు.

# ఢిల్లీలో దంచికొట్టిన వాన

- 26 విమానాలు రద్దు
- 15 విమానాలు దారి మళ్లింపు
- 397 విమానాలు రాకపోకలు ఆలస్యం
- చెరువులను తలపిస్తున్న రహదారులు
- కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర భారతీకి భారీ వర్ష సూచన



న్యూఢిల్లీ


ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో సోమవారం భారీ వర్షం కురిసి విమాన సేవలు, రహదారి రవాణా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఫ్లైట్‌రాడార్24 లెక్కల ప్రకారం దాదాపు 397 విమానాలు ఆలస్యమయ్యాయి లేదా ప్రభావితమయ్యాయి. 26 విమానాలు రద్దయ్యాయి. 15 విమానాలు మళ్లించబడ్డాయి. వీటిలో మూడు అంతర్జాతీయ విమానాలు ఉన్నాయి. 12 విమానాలను జైపూర్ కు, రెండింటిని చండీగఢ్ కు, ఒకదాన్ని లక్నోకు మళ్లించారు. ఢిల్లీ విమానాశ్రయంలో సగటు ఆలస్యం 25 నిమిషాలుగా ఉంది. భారీ వర్షం, బలమైన గాలులతో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్ ప్రాంతాల్లో వరద ముంపు చోటు చేసుకుంది. గురుగ్రామ్‌లో సోహ్నా రోడ్ సమీపంలోని సర్వీస్ లేన్‌లో దాదాపు రెండు అడుగుల నీరు నిలిచి నాలుగు కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఢిల్లీలో సంగం విహార్ సమీపంలో ఎంబీ రోడ్‌పై కూడా తీవ్ర ట్రాఫిక్ ఆందోళన నెలకొంది. ఘజియాబాద్‌లో ఎన్‌హెచ్-9 పైన పారిశ్రామిక ప్రాంత అండర్‌పాస్ వద్ద నీరు నిలిచి వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. భారత వాతావరణ శాఖ గురుగ్రామ్, ఫరీదాబాద్‌లకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గురుగ్రామ్ అధికారులు కార్పొరేట్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఇతర సంస్థలకు 25వ తేదీన ఉద్యోగులు, సిబ్బంది ఇంటి నుంచి పని చేయడానికి అనుమతించాలని సలహా ఇచ్చారు. ఇలా చేయడం వల్ల ట్రాఫిక్ తగ్గి రహదారులు, కాలువలు మరమ్మత్తు పనులు సులభంగా జరుగుతాయని వారు తెలిపారు. ఉత్తర భారతదేశంలో మాన్సూన్ కార్యకలాపాలు మరింత తీవ్రమయ్యాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తో పాటు ఉత్తరాఖండ్, ఒడిశా, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# రెండు రోజులు అతిభారీ వర్షాలు

మొదటి తరువాయి

ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇవి కాకుండా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ సహా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. వర్షం సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ నగరం, దాని పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదులు, వాగుల సమీపంలో నివసించే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని, అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మణిపూర్‌లో కాల్పులు..



ఇంఫాల్:

మణిపూర్‌లో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దుండగులు పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకోగా కాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఒక జవాన్ కాలుకు గాయమైంది. కాంగ్‌పోక్పి జిల్లాలోని సేనాపతి, పరిసర ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజామున 2.40 గంటల సమయంలో నాగా తెగలకు చెందినవారి ఇళ్లను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. తఫౌ కుకి, ఫూబా గ్రామాల్లో నాగా నివాసితుల ఇళ్లకు నిప్పుపెట్టారు. లై గ్రామానికి చెందిన నాగా నివాసి ఇంటిని కూల్చివేశారు. 9ఎంఆర్, మారెయిమెయి పరిసరాల్లో కూడా నాగా తెగలకు చెందిన ఇళ్లపై దాడులు జరిగాయి.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బందితో పాటు పారామిలిటరీ దళాలు ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయి. అయితే లియాంగ్‌మై తఫౌ వద్ద ఊహించని విధంగా కాల్పులు జరిగాయి. 36 సీఆర్‌పీఎఫ్‌కు చెందిన జవాన్ కాలికి బుల్లెట్ గాయమైంది. సేనాపతిలోని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇరువైపుల నుంచి కాల్పులు జరిగినట్లు కనిపించిందని, అయితే బుల్లెట్ ఏ దిశ నుంచి వచ్చిందో తాను గుర్తించలేకపోయానని గాయపడిన ఆ జవాన్ తెలిపారు.

# ఇది మోడీ కుట్రే

- గుజరాత్ సీఎంకు అనుమతి.. తెలంగాణ సీఎంకు ఎందుకు లేదని ప్రశ్న
- ప్రధాని మోడీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- తెలంగాణ ప్రజలను అవమానించినట్లేనని కేంద్రంపై ఆగ్రహం
- విద్య, క్రీడల పెట్టుబడుల కోసమే అమెరికా పర్యటన ప్రణాళిక అన్న సీఎం
- రాజకీయ కారణాలేమిటో కేంద్రం స్పష్టం చేయాలని డిమాండ్
- విదేశాంగ శాఖ నిర్ణయంపై పార్లమెంటులో పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం
- 'తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోలేరు' అంటూ కేంద్రానికి సీఎం హెచ్చరిక
- గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్ ప్రచారం కోసమే విదేశీ పర్యటనలని వివరణ
- కేంద్ర వైఖరి రాష్ట్ర--కేంద్ర సంబంధాలకు విరుద్ధమని రేవంత్ ఆరోపణ
- తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రం వైపా.. గుజరాత్ వైపా తేల్చుకోవాలని సవాల్
- 'నా పర్యటనను ఆపగలరు.. తెలంగాణ లక్ష్యాన్ని కాదు' అంటూ సీఎం స్పష్టం



-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతి ఇచ్చి, తెలంగాణ సీఎంకు ఎందుకు నిరాకరించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. యూకే పర్యటనకు అనుమతి ఇచ్చి, అమెరికా పర్యటనను అడ్డుకోవడం వెనుక కేంద్రం ఉద్దేశమేంటని ప్రశ్నించారు. తన పర్యటనను అడ్డుకున్నంత మాత్రాన తెలంగాణ అభివృద్ధి లక్ష్యాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. విద్య, క్రీడల్లో పెట్టుబడుల కోసమే తాను అమెరికా పర్యటనకు వెళ్లాలని భావించాననీ, పర్యటనకు ముందు భారత విదేశాంగ శాఖకు పూర్తి సమాచారం అందించామన్నారు. విదేశీ పర్యటనను అర్థంతరంగా ముగించుకొని సోమవారం తెల్లవారుజామున సీఎం ఏ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకులు తన పర్యటన నిలుపుదలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బీజేపీ నేతలు గుజరాత్‌కు గులాంలుగా మారతారో, తెలంగాణ ప్రజల పక్షాన ఉంటారో తేల్చుకోవాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. తన పర్యటనను అర్థంతరంగా నిలిపివేయడం అక్షరాలా తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజానీకాన్ని అవమానించడమేని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కారణాలతో అనుమతి ఇవ్వలేదని ఏకవాక్యం ద్వారా తన పర్యటనను నిలుపుదల చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. డిసెంబర్‌లో రాష్ట్రంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 ప్రచారం కోసమే తాను విదేశీ పర్యటనలకు వెళ్తున్నట్టు కేంద్రానికి స్పష్టంగా రాతపూర్వకంగా తెలిపామంటూ సదరు లేఖను మీడియా ఎదుట ప్రదర్శించారు. ఆగస్టు 17 నుంచి 28 వరకు అమెరికా, కెనడా పర్యటనకు 'వైబ్రెంట్ గుజరాత్' పేరుతో ఆ రాష్ట్ర సీఎంకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ చర్యల్ని చూస్తే బారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా బీజేపీలో చేరినట్టు కనిపిస్తుందని ఆక్షేపించారు. ఇవే విషయాలను తాను విదేశాల్లో ఉండగా ప్రస్తావిస్తే దేశం పరువు తీస్తున్నారనీ, దేశద్రోహి అని బీజేపీ నాయకులు వ్యాఖ్యానిస్తారనే తాను సంయమనంతో స్వరాష్ట్రానికి వచ్చి మాట్లాడుతున్నానని వివరణ ఇచ్చారు. కేంద్రం తన పర్యటనను మాత్రమే అడ్డుకోగలిగిందనీ, తన లక్ష్యాన్ని ఆపలేరని స్పష్టంచేశారు. రాష్ట్రాభివృద్ధి తెలంగాణ బీజేపీ ఎంపీలకు అవసరం లేదా...వారు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా అని ప్రశ్నించారు. రాజకీయ కారణాలతో తన అమెరికా పర్యటనను తిరస్కరిస్తున్నామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొన్నదనీ, ఆ రాజకీయ కారణాలు ఏమిటో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఇంగ్లాండ్ లో చదువుకుని దేశానికి దార్శనికులుగా మారారనీ, అలాంటి ఉన్నత చదువులు, క్రీడల్ని తెలంగాణలోని ఆర్థికంగా వెనకబడిన వారికోసం తేవాలని తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రధాని ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప, భారత ప్రధానిగా వ్యవహరించడం లేదని ఆక్షేపించారు. ఈ అంశాన్ని తమపార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఎంపీలు కచ్చితంగా పార్లమెంటులో ప్రస్తావిస్తారని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ను డిసెంబర్ 8,9 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. విదేశాల్లో తాము పాల్గొనే అన్ని అధికారిక కార్యక్రమాలు భారత రాయబార కార్యాలయం పర్యవేక్షణలోనే జరుగుతాయన్నారు. రాజకీయ పార్టీల మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉండొచ్చనీ, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలని అన్నారు. కేంద్రం వైఖరి దీనికి పూర్తి భిన్నంగా ఉందని విమర్శించారు.

# 19 ఏళ్లకే 'మిస్ యూనివర్స్ ఇండియా' కిరీటం..

- 52 మంది పోటీదారులను అధిగమించి విజేతగా నిలిచిన కజియా
- మిస్ యూనివర్స్ ఇండియా కిరీటం గెలిచిన తొలి కేరళ యువతిగా రికార్డు
- జైపూర్ గ్రాండ్ ఫినాలేలో అందం, తెలివితేటలతో జడ్జీలను ఆకట్టుకున్న 19 ఏళ్ల భామ
- మూడేళ్ల కలను నిజం చేసుకున్న కజియా లిజ్ మెజో
- మాజీ విజేత మానికా విశ్వకర్మ చేతుల మీదుగా కిరీట ప్రదానం
- సుస్మితా సేన్, ఊర్వశి రౌతేలా తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహారం
- కిరీటాన్ని కేరళకు తీసుకెళ్తున్నందుకు ఆనందం వ్యక్తం చేసిన విజేత
- నవంబర్‌లో జరగనున్న 75వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం
- అందాల వేదికపై మెరిసిన కేరళ కుట్టి



న్యూఢిల్లీ

'మిస్ యూనివర్స్ ఇండియా' 2026 పోటీల్లో కజియా లిజ్ మెజో(ఖుఓఖుష్త్ర నాఅఓ వీవఎశీ) విజేతగా నిలిచింది. జైపూర్‌లోని జీ స్టూడియలో జరిగిన అందాల పోటీల గ్రాండ్ ఫినాలేలో ఈ కేరళ అమ్మాయిని కిరీటం వరించింది. టైటిల్ పోరులో ఏకంగా 52 మందిని ఓడించిన 19 ఏళ్ల కజియా తన కలను సాకారం చేసుకుంది. మూడేళ్లుగా ఈ కిరీటం కోసం శ్రమించిన తను ఇప్పుడు ప్రపంచాన్ని జయించినంత సంబురంలో ఉంది.భారతదేశ వ్యాప్తంగా అందగత్తెలు పాల్గొన్న మిస్ యూనివర్స్ ఇండియా 2026 పోటీల్లో కజియా లిజ్ మెజో విజేతగా మురిసింది. ఆదివారం జరిగిన గ్రాండ్ ఫినాలేలో అందంతో పాటు తెలివితేటలతోనూ జడ్జిలను మెప్పించిన కజియా.. 19 ఏళ్లకే కిరీటాన్ని ఎగరేసుకుపోయింది. ఈ టైటివల్ గెలుపొందిన మొట్టమొదటి కేరళ కుట్టిగా కజియా రికార్డు నెలకొల్పింది. 52 మందిని వెనక్కినెట్టి అగ్రస్థానం సాధించిన ఆమెకు మాజీ మిస్ యూనివర్స్ ఇండియా మనికా విశ్వకర్మ కిరీటాన్ని ప్రదానం చేసింది. ఆహుతుల కరతాళధ్వనులు, కెమెరా వెలుగులు మధ్య కజియా తలపై కిరీటాన్ని పెట్టింది మనికా.దేశపు తొలి మిస్ యూనివర్స్ సుస్మితా సేన్, మాజీ మిస్ యూనివర్స్ ఊర్వశీ రౌతేలా, మిస్ యూనివర్స్ ఇండియా 2024 రియా సింఘా, పర్యావరణవేత్త.. సినిమా ప్రొడ్యూసర్ ప్రగ్యా కపూర్, మాజీ మిస్ ఇండియా యూనివర్స్, మిస్ యూనివర్స్ రన్నరప్ సెలీనా జైట్లీలు ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మిస్ యూనివర్స్ ఇండియా టైటిల్ గెలుపొందడంతో తన మూడేళ్ల కల నిజమైందని కజియా చెప్పింది. 'ఇప్పుడు నేను ప్రపంచం మీద ఉన్నట్టు అనిపిస్తోంది. ఇదొక మధుర క్షణం. ఈ సందర్భం కోసం మూడేళ్లుగా ఎదురుచూస్తున్నా.ఈ అందాల కిరీటాన్ని మా స్వరాష్ట్ర కేరళకు తీసుకెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని భావోద్వేగానికి లోనైంది అందగత్తె. అమెరికాలోని పుయెర్టో రికోలో నవంబర్‌లో జరుగనున్న 75వ మిస్ యూనివర్స్ అందాల పోటీల్లో భారత ప్రతినిధిగా కజియా పాల్గొననుంది.

# సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ

మొదటి తరువాయి

సీఎం రేవంత్ ఆదేశం

అసెంబ్లీ సమావేశాల తేదీల ఖరారు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సీఎం సూచించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల (ఇరిగేషన్) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణపై అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తే ప్రాజెక్టులు ఎప్పటికీ పూర్తికావని తేల్చిచెప్పారు. భూసేకరణ, పరిహారం , ఫారెస్టు క్లియరెన్సులకు సంబంధించి నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను వేగవంతం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ వర్షాకాల సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై తొలి రోజు సభ ముగిసిన తర్వాత స్పష్టత రానుంది. అసెంబ్లీ స్పీకర్ అధ్యక్షతన జరగబోయే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశంలో ఉభయ సభల పనిదినాలపై అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సెషన్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులతో పాటు కొన్ని విధానపరమైన నిర్ణయాలను సభ ముందుకు తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది.

విపక్షాల అస్త్రాలు.. వేడెక్కనున్న శాసనసభ

మరోవైపు ప్రజా సమస్యలను అస్త్రాలుగా మలుచుకుని ప్రభుత్వాన్ని సభలో గట్టిగా కార్నర్ చేసేందుకు ప్రధాన ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ కీలక అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య పదునైన వాదనలు జరిగే అవకాశం ఉండటంతో ఈ సమావేశాలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

# సెప్టెంబర్ 5న యువత భారీ ప్రదర్శన

మొదటి తరువాయి

వర్కింగ్ కమిటీ ప్రకటించింది. మృతి చెందిన నీట్ విద్యార్థుల కుటుంబాలు, పోలీసుల దౌర్జన్యానికి గురైన బాధితు లు ఈ ర్యాలీకి నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు సోమవారం సీజేపీ ఓ ప్రకటన విడుదల చేసింది. యువతకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చేసిన హామీల అమలుపై సమీక్షించేందుకు సీజేపీ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ-ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. హామీల అమలుకు బదులుగా ప్రభుత్వం కాలయా పన చేస్తోందని, కీలకాంశాలపై స్పష్టత ఇవ్వకుండా తప్పించుకుంటోందని కమిటీ విమర్శించింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన హామీ ఇవ్వలేదని పేర్కొంది. సీజేపీకి ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని తెలిపింది.

# ఎన్నికల్లో నేనే విన్నర్

- కొలత్తూర్ ఫలితంపై స్టాలిన్ సవాల్
- ఈవీఎంలు, వీవీప్యాట్లలో లోపాలపై హైకోర్టులో పిటిషన్
- ప్రత్యర్థి గెలుపును చెల్లనిదిగా ప్రకటించాలని విజ్ఞప్తి
- తననే విజేతగా ప్రకటించాలని డీఎంకే అధినేత అభ్యర్థన
- 286 ఈవీఎంల పూర్తి పరిశీలనకు ఆదేశాలివ్వాలని కోర్టును ఆశ్రయం
- వీవీప్యాట్ స్లిప్పుల 100 శాతం లెక్కింపుపై పట్టుబట్టిన స్టాలిన్
- రెండు పోలింగ్ కేంద్రాల్లో వీవీప్యాట్ లోపాలు బయటపడ్డాయని వ్యాఖ్య
- ఎన్నికల అధికారి ఉత్తర్వులపై కూడా న్యాయపోరాటం
- కొలత్తూర్ ఎన్నికల ఫలితంపై రాజకీయంగా ఆసక్తి రేకెత్తిస్తున్న వివాదం



చెన్నయ్:

డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోమవారం మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొలత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో తన ఓటమిని సవాలు చేస్తూ ఆయన ఈ చర్య తీసుకున్నారు. తమిళగ వెట్రి కళగం అభ్యర్థి వీఎస్ బాబు 8,795 ఓట్ల తేడాతో స్టాలిన్‌ను ఓడించారు. బాబు ఎన్నికను చెల్లనిదిగా ప్రకటించాలని, తనను విజేతగా ప్రకటించాలని స్టాలిన్ కోరారు. నియోజకవర్గంలో ఉపయోగించిన 286 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలన్నింటినీ పరిశీలించాలని, వీవీప్యాట్ స్లిప్పులను 100 శాతం లెక్కించాలని కూడా ఆయన కోరారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మే 7న 14 ఈవీఎం సెట్ల పరిశీలనకు దరఖాస్తు చేశారు. ఇది మొత్తం 286 పోలింగ్ స్టేషన్లలో 5 శాతం. ఈ పరిశీలన జులై 29న మాత్రమే ప్రారంభమైంది. ఈ ఆలస్యం తన చట్టపరమైన హక్కులకు తీవ్ర నష్టం కలిగించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పరిశీలన సమయంలో తీవ్రమైన అవకతవకలు వెలుగులోకి వచ్చాయని స్టాలిన్ అన్నారు. పోలింగ్ స్టేషన్ 28లో వీవీప్యాట్ యంత్రం 12 ఓట్ల తర్వాత పనిచేయడం మానేసి ఎర్రర్ 2.7 చూపించింది. పోలింగ్ స్టేషన్ 75లో మరో వీవీప్యాట్ కూడా పనిచేయలేదు. జిల్లా ఎన్నికల అధికారి ఆగస్టు 5న పరిశీలన విజయవంతంగా పూర్తయిందని ప్రకటించారు. కానీ తన అభ్యంతరాలు, స్పష్టీకరణలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ ఉత్తర్వు జారీ చేశారని స్టాలిన్ ఆరోపించారు. ఈ ఉత్తర్వును కూడా ఆయన సవాలు చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పై బీజేపీ డ్రామాలు

మొదటి తరువాయి

నుంచి తెలంగాణకు రావలసిన నిధులు తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. "చేతనైతే ఢిల్లీ నుంచి పైసలు తీసుకురండి.. తెలంగాణకు రావలసిన నిధులు సాధించి చూపండి" అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోతున్న సమయంలో బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి నిలదీశారు. అప్పట్లో కిమ్మనకుండా కూర్చున్న వారు ఇప్పుడు ప్రజా ప్రభుత్వంపై గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న పాత బకాయిలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తోందని స్పష్టం చేశారు.

ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకుల ద్వారా అడ్వాన్స్గా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపు చేపడతామని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు కూడా గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నారా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఒక్క రూపాయి అయినా తీసుకువచ్చారా అని బీజేపీ నేతలను నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు మెరుగైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. బీజేపీ నేతలు మొసలి కన్నీళ్లు కార్చడం మానుకుని, ఢిల్లీ పెద్దలకు జ్ఞానోదయం చేసి బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి అనవసరంగా అడ్డంకులు సృష్టించవద్దని హితవు పలికారు.

## సంపాదకీయం

# ధరాఘాతంపై సమీక్షించని పాలకులు




పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్ధం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే పక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ఫ్రీ దయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిల్ల వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శుభాకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జిఎస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పులు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

# అల్లాపూర్ చౌరస్తాలో ఘనంగా స్వీట్ అండ్ హార్ట్ రెస్టారెంట్ ప్రారంభం

**-ప్రారంభమైన తొలిరోజే జాతరను తలపించిన గిరాకీ..**

**-ప్రయాణికులకు రుచికరమైన ఆహారం, నాణ్యమైన సేవలు**







**తూప్రాన్, ఆగస్టు 25 (మహాప్రభ)**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ అండ్ హార్ట్ రెస్టారెంట్ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభమైన తొలిరోజే రెస్టారెంట్‌కు పెద్ద సంఖ్యలో వినియోగదారులు తరలిరావడంతో సందడి నెలకొంది. చౌరస్తా మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు సైతం రెస్టారెంట్‌లో ఆగి ఆహారం తీసుకోవడంతో ప్రాంగణం జాతరను తలపించింది.
నాచారానికి చెందిన అంతగోని నర్సింలు గౌడ్, వెంకటాయిపల్లికి చెందిన స్వామి గౌడ్ భాగస్వామ్యంతో స్వీట్ అండ్ హార్ట్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. వినియోగదారులకు రుచికరమైన, నాణ్యమైన వెజిటేరియన్, నాన్‌వెజిటేరియన్ వంటకాలను అందించడమే లక్ష్యంగా రెస్టారెంట్‌ను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు.
అనుభవజ్ఞులైన చెఫ్‌లు, వంట నిపుణులతో నోరూరించే వంటకాలను తయారు చేస్తూ, శుచి--శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత, మంచి సర్వీస్, నాణ్యమైన పదార్థాలు, సమతుల్యమైన ఆహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుటుంబాలతో వచ్చే వారికి, ప్రయాణికులకు, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అల్లాపూర్ చౌరస్తా ప్రధాన రహదారికి ఆనుకుని రెస్టారెంట్ ఏర్పాటు కావడంతో తూప్రాన్--హైదరాబాద్, తూప్రాన్--మెదక్, పరిసర ప్రాంతాల మధ్య ప్రయాణించే వారికి సౌకర్యవంతంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా ప్రయాణికులు తమ ప్రయాణంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ రుచికరమైన ఆహారం ఆస్వాదించేలా రెస్టారెంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.
ప్రారంభ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ సంపత్ రెడ్డి, కూచారం యాదగిరి, కొట్టాల సిద్ధిరాములు తదితరులు పాల్గొని రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.
ప్రారంభోత్సవం రోజే లభించిన విశేష స్పందనతో స్వీట్ అండ్ హార్ట్ రెస్టారెంట్ అల్లాపూర్ చౌరస్తాలో కొత్త రుచుల చిరునామాగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాణ్యత, రుచి, శుభ్రత, సర్వీస్‌కు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారుల ఆదరణ పొందడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# మేకల మార్కెట్ లో బురద నివారణకు చర్యలు

**-సర్పంచ్ కు కృతజ్ఞతలు...**



**రామగిరి, -24ఆగస్ట్ (మహాప్రభ ).**
సెంటినరీ కాలనీ లోని మేకల మార్కెట్ లో బురద నివారణకు చిప్స్ పోయించడం జరిగింది. భారీ వర్షానికి మేకల మార్కెట్ బురదమయమైయిందని యజమానులు సోమవారం సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు దృష్టికి తీసుకొచ్చారు.దీంతో పలు ట్రాక్టర్ ట్రిప్ ల చిప్స్ ను బురద కాకుండ పోయించడం జరిగింది.బుధవారం మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో మేకల మార్కెట్ సంఘము నాయకులు ఒర్రె.సురేష్,ఓర్రె. సదయ్య,బనుక.అంజి,బత్తిని ఐలయ్య పాల్గొన్నారు.

# ఐ డి ఓ సీ మహా ధర్నాకు పెద్దఎత్తున ఉద్యోగస్తులు హాజరుకావాలీ



**,జైపూర్, -24ఆగస్ట్ (మహాప్రభ ).**
రాష్ట్ర టీజీజేఏసీ పిలుపు మేరకు తేది. 27/08/2026 న ఐ డి ఓసీ నస్పూర్, నందు నిర్వహించనున్న మహా ధర్నా, నిరసన కార్యక్రమంనకు పెద్దఎత్తున ఉద్యోగస్తులు హాజరుకావాలని టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ వనజా రెడ్డి, టీ ఎన్ జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీపతి బాపు రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కార్యాలయ సూపర్ డెంట్ భాగ్యలక్ష్మి, పి ఆర్ ఏ ఈ రాజకుమార్ ,మెడికల్ ఆఫీసర్ డా.శ్రావ్య,వెటర్నిటీ డా. వెంకటేష్, ఆర్ డబ్ల్యూ స్ ఏ ఈ రాజమల్లయ్య, అగ్రికల్చర్ ఏ ఓ సయిదా,హాస్టల్ వార్డెన్ మల్లేష్,అంగన్వాడీ సూపర్ వైజర్ గాయత్రి, హోసింగ్ ఏ ఈ కాంక్ష ,ఐకేపీ ఏపీఎం సంతోష్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, పి. సురేష్,బి. ఉదయ్ కుమార్,విష్ణువర్ధన్, ఐ. తిరుపతి మరియు ఏ. రమాదేవి పాల్గొన్నారు

# దేవరకద్ర 6వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**దేవరకద్ర: ఆగస్టు 24 మహాప్రభ**
ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకద్ర మున్సిపాలిటీలోని 6వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్తంభాల ఏర్పాటు చేపట్టడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ గోపి మాధవి బాలరాజు మాట్లాడుతూ.. వార్డు ప్రజల అవసరాలను గుర్తించి నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి రామస్వామి, బంగి రాజు, దేవరకద్ర మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వరాల దేవుడు ఆదివారాహ స్వామి.



**రామగిరి ,-24ఆగస్ట్ (మహాప్రభ ).**
వరాల దేవుడు ఆదివారహ స్వామి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు.శ్రీధర్ బాబును ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఆలయ ఈవో కొసన్న కాంతారెడ్డి,ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ను పూర్ణ కుంభాభిషేకంతో శ్రీధర్ బాబును ఆహ్వానించారు.అనంతరం స్వామివారి వద్ద గోపూజలో పాల్గొని అనంతరం అభిషేకం చేసి పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శ్రీ ఆది వరహ స్వామికి ఎంతో చరిత్ర ఉందని ముక్కులు మొక్కుకున్న వారి మొక్కులు తీర్చే దేవుడు ఆదివారహస్వామి అని పేర్కొన్నారు.అలాగే ఆలయ అభివృద్ధిలో తమ వంతుగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అన్నారు.ఆలయానికి రోడ్డు అసంపూర్తిగా ఉందని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ దామోదర్ తోపాటు ఆలయ ఈవో కాంతారెడ్డి ,డైరెక్టర్లు తీగల రాజయ్య,పిల్లి రాజు,శ్రీనివాస్ గౌడ్,బూస శ్రీనివాస్ గౌడ్,తిమ్మరాజు గిరిజ,బొజ్జ సతీష్,చాట్ల రాయమల్లు గాజుల శ్రీనివాస్ కుందారపు శంకర్ తాళ్ల భాగ్యలక్ష్మి అన వీణ శ్యామలలు రోడ్డు అసంపూర్తిగా ఉందని తమ దృష్టికితేగా వెంటనే 90 లక్షల వ్యయంతో రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయాభివృద్ధిలో భాగస్వామి అవుతానని పేర్కొన్నారు.భక్తుల సౌకర్యార్థం మరింత సౌకర్యాలు కలిగేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్,నాయకులు రెబల్ రాజు, కోలేటి మారుతి,పిల్లి శేఖర్,బొల్లెపల్లి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ సోమవారం సందర్భంగా మన్నెంకొండ వీరభద్రేశ్వర స్వామివారికి విశేష అభిషేకం



**మన్నెంకొండ: దేవరకద్ర ఆగస్టు 24 మహాప్రభ**
శ్రావణమాసం రెండో సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ మన్నెంకొండ వెంకటేశ్వర క్షేత్ర పాలక శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడంతో పాటు అఖండ దీపారాధనను ఘనంగా చేపట్టారు.
ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చారణలు, భక్తుల నామస్మరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రావణ సోమవారం పర్వదినాన స్వామివారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్ ఆధ్వర్యంలో, ఈవో శ్రీనివాసరాజు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు స్వామి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అఖండ దీపారాధనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.

## జీవో 97తో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిన తుగ్లక్ రేవంత్ రెడ్డి

**-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



**దేవరకొండ ఆగస్టు 24( మహాప్రభ )** జీవో 97తో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిన తుగ్లక్ రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. సోమవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల విద్యా భవిష్యత్తుపై అనేక సందేహాలు నెలకొన్నాయని బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. స్కిల్ యూనివర్సిటీ చట్టంలోని నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను దాని పరిధిలోకి తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు.విద్యార్థుల న్యాయమైన పోరాటానికి బిఆర్ఎస్వీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు వారి పక్షాన పోరాడుతామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జీవో 97పై పునరాలోచించి, పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.

## ఫిల్టర్ ఇసుకపై రెవెన్యూ పోలీసుల పంజా...

**-నాలుగు ట్రాక్టర్లు, రెండు జెసిబి లను పట్టుకొని కేసు నమోదు ...**

**-అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం...**

**-తాహసిల్దార్ హర్షద్..**





**దేవరకద్ర, ఆగస్టు 24 మహాప్రభ** : దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామ పరిధిలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో తాహసిల్దార్ హర్షద్, పోలీస్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఫిల్టర్ ఇసుక తరలిస్తున్న వెంకటాయపల్లి గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లు, రెండు జెసిబి లను అధికారులు పట్టుకున్నారు. వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తాసిల్దార్ హర్షద్, హెడ్ కానిస్టేబుల్ శివ శరణయ్య తెలిపారు. అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అక్రమంగా ఫిల్టర్స్ ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారిపై ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా పై రెవిన్యూ పోలీస్ అధికారులు నిరంతరం నిఘా ఉంచుతామని, ఎక్కడైనా అక్రమాలకు పాల్పడితే వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ హర్షద్, పోలీస్ అధికారులు తెలిపారు. తాహసిల్దార్ వెంబడి, జిపిఓ లు గద్దెగూడెం, వెంకటాయపల్లి జిపిఓ అబ్దుల్ ఖాదర్, దేవరకద్ర జిపిఓ రాజు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 12 దరఖాస్తులు



**దేవరకద్ర, ఆగస్టు 24, మహాప్రభ** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 12 దరఖాస్తులు అందినట్లు దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 10 దరఖాస్తులు కాగా, మున్సిపాలిటీకి సంబంధించినవి 2 దరఖాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అధికారులను కలిసి తమ సమస్యలను వివరించారు. దరఖాస్తులను స్వీకరించిన అధికారులు వాటిని పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హర్షద్ అలీతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఐ డి ఓ సీ మహా ధర్నాకు పెద్దఎత్తున ఉద్యోగస్తులు హాజరుకావాలీ

**జైపూర్, ఆగస్టు 24, మహాప్రభ** రాష్ట్ర టీజీజేఏసీ పిలుపు మేరకు తేది. 27/08/2026 న ఐ డి ఓసీ నస్పూర్, నందు నిర్వహించనున్న మహా ధర్నా, నిరసన కార్యక్రమంనకు పెద్దఎత్తున ఉద్యోగస్తులు హాజరుకావాలని టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ వనజా రెడ్డి, టీ ఎన్ జీవో అస్సోసియేట్ ప్రెసిడెంట్ శ్రీపతి బాపు రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కార్యాలయ సూపర్ డెంట్ భాగ్యలక్ష్మి, పి ఆర్ ఏ ఈ రాజకుమార్ ,మెడికల్ ఆఫీసర్ డా.శ్రావ్య,వెటర్నిటీ డా. వెంకటేష్, ఆర్ డబ్ల్యూ స్ ఏ ఈ రాజమల్లయ్య, అగ్రికల్చర్ ఏ ఓ సయిదా,హాస్టల్ వార్డెన్ మల్లేష్,అంగన్వాడీ సూపర్ వైజర్ గాయత్రి, హోసింగ్ ఏ ఈ కాంక్ష ,ఐకేపీ ఏపీఎం సంతోష్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, పి. సురేష్,బి. ఉదయ్ కుమార్,విష్ణువర్ధన్, ఐ. తిరుపతి మరియు ఏ. రమాదేవి పాల్గొన్నారు

## జిల్లా స్థాయి యోగా పోటీల్లో రామాయంపేట 'మంజీర విద్యాలయం' విద్యార్థుల ప్రతిభ!






**రామాయంపేట ఆగస్టు 24 మహాప్రభ** చేగుంటలో నిర్వహించిన మెదక్ జిల్లా స్థాయి యోగా పోటీల్లో రామాయంపేటలోని 'మంజీర విద్యాలయం' విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. మొత్తం 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో మంజీర విద్యాలయం నుండి 23 మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగంలో మంజీర పాఠశాల విద్యార్థులు ఎస్. అవ్యక్త ప్రథమ స్థానం బాలిక విభాగంలో (గోల్డ్), బాలుర. విభాగంలో. ఎస్ . లోకేశ్ ప్రథమ స్థానం(గోల్డ్ మెడల్)బి.శివప్రసాద్ ద్వితీయ స్థానాల( సిల్వర్ మెడల్)ను కైవసం చేసుకున్నారు. వీరితో పాటు హంసిని మరియు చేతన దీప్తి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారు.?రోజువారీ యోగా సాధనతోనే ఈ



విజయం:

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ --- తమ పాఠశాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగా అభ్యసనం చేయించడం వల్లే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలంగా తయారై జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులను తీర్చిదిద్దిన యోగా టీచర్ రేఖకు, నిరంతరం ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తమ మంజీర విద్యార్థులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ చదువుల్లో, క్రీడల్లో మరియు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వాసవి, సురేష్, శ్రీనిత మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మెదక్ కాంగ్రెస్‌కు కంచు కోటగా మారడం ఖాయం.

**- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మాకు ముఖ్యం.**

**-టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.**



**మెదక్ జిల్లా -24ఆగస్ట్ (మహాప్రభ ).** ఉమ్మడి మెదక్ పీఏసీ సమావేశం డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, డీసీసీ అధ్యక్షుడు పూజల హరికృష్ణ, మాజీ మంత్రి చంద్రశేఖర్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల ఆవేదనను అర్థం చేసుకుంటామని, మెదక్ కాంగ్రెస్‌కు కంచుకోటగా మారడం ఖాయమన్నారు. అర్హులైన పేదల ఓటు హక్కును కాపాడేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో కృషి చేశామని తెలిపారు. నోటీసులు అందిన వారు వివరాలు సమర్పించి ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన పాత, సీనియర్ నాయకులకు మార్కెట్, సొసైటీ, ఆలయ, లైబ్రరీ తదితర పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని, 70 శాతానికి పైగా పదవులు పార్టీని నమ్ముకున్న పాతవారికే దక్కేలా చూస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో విఫలమైందని విమర్శించారు. మతం, కులం పేరుతో రాజకీయాలను ప్రజలు నమ్మడం లేదని, యువత ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ 100 సీట్లతో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు, పేదలకు చేరువలో వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని, హద్దులు దాటి మాట్లాడితే పార్టీ ఉపేక్షించదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవల బలోపేతానికి కృషి.

**- క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం.**

**- క్రిటికల్ కేర్ బ్లాక్ ను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**



**మెదక్ జిల్లా -24ఆగస్ట్ (మహాప్రభ )** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మెదక్ జిల్లా కేంద్రం లోని నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ ను స్థానిక శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ గతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్ల పై జి జి ఎచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత దేవి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా నితిన్ కబ్రా, డి ఎం ఎచ్ ఓ డా. జ్ఞానేశ్వర్, డి సి ఎచ్ యస్ డా. శివ దయాళ్, వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్ష లో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత రావు పాల్గొన్నారు.

క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఎచ్ ఆర్ ఎక్విప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐ ఎచ్ ఎఫ్ యం యస్ సేవలను అందుబాటులోకి తేవడం పై రేపు ( 25.08.2026) న హైదరాబాద్ సచివాలయం లో ఉన్నత స్థాయి సమావేశం కు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు అధికారులను ఆదేశించారు. అలాగే,

జి జి ఎచ్ ఆసుపత్రి లో వైద్య సేవల బలోపేతం పై మంత్రి చర్చించారు. జి జి ఎచ్ నూతన భవన నిర్మాణం పై చర్చించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ నిర్మాణం పై చర్చించారు. తూప్రాన్ లో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో నర్సాపూర్, రామాయంపేట, కౌడిపల్లి, తూప్రాన్ లలో కిడ్నీ రోగులకు అందిస్తున్న డయాలసిస్ సేవలపై చర్చించారు. మెదక్ జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవల బలోపేతానికి అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## అనుమతి లేకుండా ప్రార్థనాస్థలం నిర్వహణపై ఫిర్యాదు

**తక్షణ విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి**



**చింతపల్లి, ఆగస్టు 24 మహాప్రభ** ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రశాంతపురి తండా-2, హరిచంద్రు తండా సమీపంలో అనుమతి లేకుండా నివాస గృహ స్థలంలో చర్చి (ప్రార్థనా స్థలం) నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి పలువురు వినతిపత్రం సమర్పించారు. నివాస గృహ స్థలాన్ని ప్రార్థనా స్థలంగా వినియోగిస్తూ సంస్థగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై తక్షణమే విచారణ చేపట్టి, వాస్తవాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. సంబంధిత స్థలానికి అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రాంకోటి, ఇస్లావత్ పరమేష్ (మాజీ ఉప సర్పంచ్), ఇస్లావత్ నరేష్, ఇస్లావత్ చంద్ర, ఇస్లావత్ విజయ్, బాణావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం సందర్భంగా ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో అన్నప్రసాద వితరణ



**దేవరకద్ర, ఆగస్టు 24: మహా ప్రభ**
శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా దేవరకద్రలోని శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో భక్తులకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి కృపతో భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భావిస్తూ దాతలు ఈ సేవను చేపట్టారు. ఈ అన్నప్రసాదానికి కొత్త కురువ లక్ష్మమ్మ కుమారుడు శ్రీ కొత్త కురువ శ్రీను, ధర్మపత్ని శ్రీమతి నాగలత దంపతులు, దేవరకద్ర దాతలుగా వ్యవహరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు భూషణ్ స్వామి, నాగరాజు స్వామి భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఈవో శివానంద చారి ఆధ్వర్యంలో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి దాతల సేవాభావాన్ని అభినందించారు. “అన్నదానం మహాదానం” అనే భావనకు అనుగుణంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా దేవస్థానంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ప్రియుడు మోజులో పడి భర్తను హత్య చేయించిన కిలాడి లేడి

-భర్త హత్య కేసులో కిలాడీ, ప్రియుడు అరెస్ట్
-చౌటుప్పల్ దారుణ హత్య కేసును ఛేదించిన పోలీసులు!



**చౌటుప్పల్ ఆగస్టు 24 మహాప్రభ**
చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతంగి గ్రామం శనగలగుట్ట వద్ద అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు దానయ్య (36) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం... అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దానయ్య భార్య రాపోలు శారద (34)కి, ఆమె స్వంత బావ కుమారుడైన రాపోలు శివ (19)తో అక్రమ సంబంధం ఏర్పడింది. తమ వివాహేతర సంబంధానికి భర్త దానయ్య అడ్డుగా ఉన్నాడని భావించిన శారద, ప్రియుడు శివతో కలిసి అతనిని అంతమొందించేందుకు పథకం వేసింది. ?ఈ నెల 23న మధ్యాహ్నం సమయంలో పంతంగి వద్ద దానయ్యపై ముందుగా రాయితో దాడి చేసి, ఆపై కర్రతో తలపై తీవ్రంగా కొట్టడంతో దానయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ నాయకత్వంలో పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలానికి చేరుకుని కీలక ఆధారాలు సేకరించారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు నిందితులైన రాపోలు శివ, రాపోలు శారదలను వెంటనే అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. కేసును త్వరితగతిన ఛేదించిన ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ఎస్సైలు కె. యాదగిరి, పి. రవీందర్, బి. అజయ్ భార్గవ్, సిబ్బంది అశోక్, ఉదయ్, జంగయ్యలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**కోటగిరి / పోతంగల్ ఆగస్టు 24 మహాప్రభ**
కోటగిరి మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ తాను చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 నుండి 2024 వరకు స్థానిక సర్పంచ్ గా విధులు నిర్వహించానని ఆ సమయంలో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. పలు రకాల పనులకు సంబంధించిన పట్టికను పంచాయతీలో తీర్మానించి ఏంబీ చేయించడం జరిగిందని వివరించారు. చివరి సమయంలో 15వ ఫైనాన్స్ నిధులు రాకపోవడంతో ఆ డబ్బులు తీసుకోలేకపోయానని పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్ పాలన ఇన్ చార్జ్ తీసుకున్నప్పుడు మొత్తం ఎంబిలు తీర్మానించి వారికి అప్పజెప్పడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లుల సంబంధిత ఎంబి రికార్డు కాపీలు తీర్మానం కాపీలు స్పెషల్ ఆఫీసర్ కి అందజేసిన జాబితా కొత్త బాడీ తీర్మానం జిరాక్స్ కాపీలను జతపరిచి ప్రజావాణిలో ఫిర్యాదు చేశానన్నారు. తాను చేసిన పనులకు గాను బిల్లులు ఇప్పించే దిశగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## తెలంగాణ విమోచన ఉద్యమకారుడు బెల్లం నాగన్న విగ్రహ ప్రతిష్ఠాపన

-అప్పంపల్లిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన -- ఉద్యమ వీరుడి త్యాగాలను స్మరించుకున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

-కౌకుంట్ల మండలం, అప్పంపల్లి: తెలంగాణ విమోచన ఉద్యమంలో ధైర్యసాహసాలతో పోరాడి, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమకారుడు శ్రీ బెల్లం నాగన్న గారి సేవలు చిరస్మరణీయమని దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.





**దేవరకద్ర ఆగస్టు 24 మహాప్రభ**
యోజకవర్గం కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ బెల్లం నాగన్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లం నాగన్న విగ్రహానికి నివాళులర్పించి, ఆయన చేసిన పోరాటాలు, ప్రజాసేవ, త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ విమోచన ఉద్యమంలో బెల్లం నాగన్న చూపిన పోరాట పటిమ, ధైర్యం, త్యాగనిరతి భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వాతంత్ర్యం, స్వాభిమానం, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వీరుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు... వారి ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బెల్లం నాగన్నకు ఘన నివాళులు అర్పించారు.

## పెద్దవంగరలో సంక్షేమానికి స్మార్ట్ ముద్ర

--అర్హుల ఇంటికే ఆహార భద్రత హామీ
-- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**పెద్దవంగర, ఆగస్టు 24 (మహాప్రభ)**
: పేద కుటుంబాలకు ఆహార భద్రతను మరింత పటిష్ఠం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆమె స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మూల సూత్రమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా చేరే విధంగా స్మార్ట్ రేషన్ కార్డుల వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు డిజిటల్ విధానంలో నమోదై, రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వీఏఓలు, వీఆర్ఓలకు పెన్షన్ మంజూరు చేయాలి



**మెదక్ ఆగస్టు 24,(మహాప్రభ)**
రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వీఏఓలు, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, సహాయ పంచాయతీ కార్యదర్శులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మెదక్ జిల్లాలోని పలు మండలాల్లో 1965 నుంచి 1984 వరకు పటేల్--పట్వారీలుగా, 1992 నుంచి 2002 వరకు వీఏఓలుగా, 2002 నుంచి 2007 వరకు పంచాయతీ కార్యదర్శులు, సహాయ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందినప్పటికీ తమకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి పదవీ విరమణ పెన్షన్ అందడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తమ సమస్యపై స్పందించి, సంబంధిత సర్వీస్ రికార్డులను పరిశీలించి నివేదిక పంపాలని భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ (CCLA)కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జజూూ ఆదేశాల మేరకు జిల్లాలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల వివరాలతో జాబితా రూపొందించి నివేదిక పంపాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు తమకు తెలిసిందన్నారు.
కావున జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని జజూూ ఆదేశాల మేరకు జిల్లాలో పదవీ విరమణ పొందిన వీఏఓలు, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, సహాయ పంచాయతీ కార్యదర్శుల వివరాలతో జాబితా రూపొందించి జజూూకు పంపించాలని కోరారు. తమకు రావాల్సిన పదవీ విరమణ పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య





**పాపన్నపేట ఆగస్టు 24( మహా ప్రభ )**
పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నర్సింగరావుపల్లి తండాలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...నర్సింగరావుపల్లి తండాకు చెందిన కేతావత్ తౌర్యా(32) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు.ఏ పని చేయకుండా తరచూ తల్లి, భార్యతో గొడవ పడుతు ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని గొడవకు దిగుతుండేవాడు అదే విధంగా ఈనెల 22న రాత్రి డబ్బుల విషయంలో తల్లి, భార్యతో గొడవ పడ్డాడు.మరుసటి రోజు ఉదయం తల్లి హేమ్లీ తన కూతురు దగ్గరకు వెళ్లగా భార్య సునీత కూలీ పనులకు వెళ్లారు.అనంతరం క్షణికావేశంలో తౌర్యా ఇంటి బయటకు వెళ్లి పాపన్నపేట గ్రామ శివారులో ఉన్న చెరువు కట్టపై గుర్తు తెలియని పురుగు మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించి చికిత్స నిమిత్తం అతన్ని మెదక్ జిల్లా హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.మృతుడి తల్లి హేమ్లీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## గందరగోళంగా స్మార్ట్ కార్డుల పంపిణీ

-తూప్రాన్ మున్సిపల్ షాప్ నంబర్ 14 అన్ని కార్డులకు తూప్రాన్ బదులు వట్టూరు గ్రామం పేరు నమోదు
-అర్థాంతరంగా నిలిచిపోయిన పంపిణీ కార్యక్రమం
-అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ ఆగ్రహం






**తూప్రాన్, ఆగస్టు 24.(మహ ప్రభ)**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ 4వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం గందరగోళానికి దారితీసింది. వార్డులో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో కార్డులను పరిశీలించగా, 4వ వార్డు లబ్ధిదారుల వివరాల స్థానంలో తూప్రాన్ మండలంలోని వట్టూరు గ్రామం పేరు ముద్రించబడినట్లు గుర్తించారు. సోమవారం ఉదయం రెవెన్యూ శాఖ అధికారులు, మున్సిపల్ వార్డు అధికారి, ప్రజాప్రతినిధుల సమక్షంలో స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. అయితే పంపిణీ సమయంలో కార్డులపై ఉన్న వివరాలను పరిశీలించిన స్థానికులు, ప్రజాప్రతినిధులు తప్పిదాన్ని గుర్తించారు. దీంతో వెంటనే కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తూప్రాన్ మున్సిపల్ వార్డుకు సంబంధించిన కార్డుల స్థానంలో వట్టూరు గ్రామం వివరాలు ఉండటం అధికారుల సమన్వయ లోపానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మరియు పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తప్పిదాన్ని సరిదిద్దాలని, సరైన వివరాలతో కొత్త స్మార్ట్ కార్డులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్డుల పంపిణీ నిలిపివేయడంతో లబ్ధిదారులు నిరాశ వ్యక్తం చేయగా, అధికారులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# బిజినెస్

## బంగారం ధరలకు మళ్లీ పెరుగుదల

హైదరాబాద్:
బంగారం ధరలు మరోసారి పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సోమవారం పసిడి ధరలు భారీగా ఎగబాకాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.880 పెరిగి రూ.1,63,970కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర కూడా రూ.800 పెరిగి రూ.1,50,300గా నమోదైంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ధరల పెరుగుదల మరోసారి భారంగా మారింది. ముఖ్యంగా పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం ఆభరణాలు కొనుగోలు చేసే కుటుంబాలపై అదనపు భారం పడనుంది. బంగారం ధరకు తోడు ఆభరణాల తయారీ ఛార్జీలు, పన్నులు కూడా ఉండటంతో తుది కొనుగోలు ధర మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో



వెండి ధర రూ.2,69,900 వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, దేశీయ డిమాండ్, కరెన్సీ విలువల్లో మార్పులు వంటి అంశాల ప్రభావంతో బంగారం ధరల్లో రోజువారీగా హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నగరాన్ని బట్టి బంగారం, వెండి ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. ఆభరణాలు కొనుగోలు చేసే వారు స్థానిక మార్కెట్‌లో తాజా ధరలను తెలుసుకుని కొనుగోలు చేయడం మంచిది.

## త్వరలో తగ్గనున్న చక్కెర ధరలు!



న్యూఢిల్లీ
ఇటీవల భారీగా పెరిగిన చక్కెర ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ప్రస్తుతం చక్కెరకు ఎలాంటి కొరత లేదని ఇండియన్ షుగర్ అండ్ బయో-ఎనర్జీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. పుకార్ల కారణంగా కొందరు వ్యాపారులు ముందుగానే నిల్వలు చేసుకోవడం, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఉత్పత్తి కొంత తగ్గడం వల్లే ధరలు పెరిగాయని పేర్కొంది. రాబోయే పండుగల సీజన్‌లో డిమాండ్ పెరిగినా.. దానికి సరిపడా చక్కెర నిల్వలు దేశంలో ఉన్నాయని ఖూపీూ తెలిపింది. దీంతో సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది. మార్కెట్‌లోకి తగినంత సరఫరా కొనసాగితే ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు చక్కెర ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 లక్షల టన్నుల ముడి చక్కెరను ఎలాంటి సుంకం లేకుండా దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. ప్రధానంగా బ్రెజిల్ నుంచి ఈ దిగుమతులు వచ్చే అవకాశం ఉంది. దిగుమతుల ద్వారా దేశీయ మార్కెట్‌లో సరఫరా పెరిగి ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

**- 172 పాయింట్లు పతనమైన సెన్సెక్స్**

**ముంబై:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ పరిణామాలు, ముఖ్యంగా అమెరికా--ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు మదుపర్ల సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. దీంతో ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు చివరికి నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ 171.72 పాయింట్లు నష్టపోయి 77,369.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 32.95 పాయింట్లు కోల్పోయి 24,219.05 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదరడం, ఇరాన్‌పై అమెరికా ఆర్థిక ఆంక్షలను తీవ్రతరం చేయడం, అందుకు ప్రతిగా ఇరాన్ నుంచి హెచ్చరికలు రావడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ఈ పరిణామాలు భౌగోళిక, ఆర్థిక అనిశ్చితిని పెంచడంతో మదుపర్లలో ఆందోళన నెలకొంది. మరోవైపు జూన్



ఒప్పందాల గడువు ముగియడం కూడా మార్కెట్ కదలికలపై ప్రభావం చూపింది. ఉదయం ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాల్లో కనిపించినప్పటికీ, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో మదుపర్లు అమ్మకాల వైపు మొగ్గు చూపడంతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇదిలా ఉండగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.74గా నమోదైంది. అంతర్జాతీయ పరిణామాలపై మదుపర్లు దృష్టి సారించిన నేపథ్యంలో రానున్న రోజుల్లోనూ స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# స్పోర్ట్స్

## మైదానంలో ఫైట్.. యశస్వి జైస్వాల్, అసిత ఫెర్నాండోలకు ఐసీసీ షాక్..!

**జైస్వాల్, ఫెర్నాండోలకు 25% ఫైన్**
**ఇద్దరికీ ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించిన ఐసీసీ**
**కొలంబో టెస్టులో మైదానంలో ఘర్షణపై చర్యలు**

శ్రీలంకతో కొలంబోలోని ఎస్‌ఎస్‌సీ మైదానంలో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆటలో తీవ్ర నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. భారత ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో 45 పరుగుల వద్ద ఉన్న యశస్వి జైస్వాల్‌ను లంక పేసర్ అసిత ఫెర్నాండో బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత అతడు జైస్వాల్ చూసి ఏదో అన్నాడు. దీంతో పెవిలియన్ వైపు వెళ్తున్న జైస్వాల్.. తిరిగి వెనక్కి వచ్చి గొడవపడ్డాడు. ఈ విషయాన్ని ఐసీసీ తీవ్రంగా పరిగణించింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు ఇద్దరిపై చర్యలు తీసుకుంది.వికెట్ తీసిన ఉత్సాహంలో ఫెర్నాండో పెవిలియన్ వైపు వెళ్తున్న జైస్వాల్‌ను ఉద్దేశించి ఉద్రేకపూరితంగా 'సెండ్ ఆఫ్' ఇచ్చే ప్రయత్నం చేశాడు. దీంతో కోపంతో రగిలిపోయిన జైస్వాల్ వెనక్కి తిరిగి ఫెర్నాండో వద్దకు వచ్చాడు. మైదానంలో వాతావరణం క్షణాల్లో వేడెక్కడంతో శ్రీలంక జట్టులోని ఇతర ఆటగాళ్లు వెంటనే జోక్యం చేసుకుని ఇద్దరినీ పక్కకు లాగేశారు. ఆ తర్వాత జైస్వాల్ పెవిలియన్



వైపు అడుగులు వేయగా, మ్యాచ్ అంపైర్లు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై విచారణ జరిపిన ఐసీసీ, లెవల్-1 నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి ఇద్దరు ఆటగాళ్లకు 25 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 (మైదానంలో ఆటగాళ్లు లేదా అధికారులతో అనవసరమైన భౌతిక ఘర్షణకు దిగడం)ను ఉల్లంఘించినందుకు గాను ఈ శిక్ష ఖరారైంది. జరిమానాతో పాటు ఇద్దరి రికార్డుల్లో చెరో డీమెరిట్ పాయింట్‌ను చేర్చారు. గడిచిన 24 నెలల్లో వీరిద్దరికీ ఇదే తొలి డీమెరిట్ పాయింట్ కావడం గమనార్హం. ఎవరైనా ఆటగాడికి 24 నెలల వ్యవధిలో 4 లేదా అంతకంటే ఎక్కువ డీమెరిట్ పాయింట్లు వస్తే మ్యాచ్ నిషేధం ఎదుర్కోవాల్సి ఉంటుంది. రిఫరీ ప్రతిపాదించిన ఈ శిక్షను జైస్వాల్, ఫెర్నాండో ఇద్దరూ అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండా పోయింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. రెండో రోజు రెండో సెషన్ ముగిసే సరికి భారత్.. 8 వికెట్ల నష్టానికి 475 పరుగులు చేసింది. మ్యాచ్‌లో ఫెర్నాండో ఇప్పటివరకు 4 వికెట్లు పడగొట్టాడు.

## టపాటపా 2 వికెట్లు కోల్పోయిన శ్రీలంక.. భారత్ గుప్పిట్లో కొలంబో టెస్టు..!

కొలంబో టెస్టులో భారత జట్టు పట్టుబిగించింది. దేవ్‌దత్ పడిక్కల్(117), ధ్రువ్ జురెల్(115 నాటౌట్) శతకాలతో తొలి ఇన్నింగ్స్‌ను 503/9 వద్ద డిక్లేర్ చేసిన టీమిండియా.. రెండు కీలక వికెట్లతో శ్రీలంకను ఒత్తిడిలో పడేసింది. వర్షం అంతరాయం నడుమ కొన్ని ఓవర్లే సాధ్యపడడంతో లంక బతికిపోయింది. ప్రస్తుతం 494 పరుగుల ఆధిక్యంలో ఉన్న గిల్ సేన బౌలర్లు విజృంభిస్తే మూడో రోజు మ్యాచ్‌ను శాసించడం ఖాయం.టెస్టు సిరీస్‌పై కన్నేసిన భారత జట్టు కొలంబోలో పటిష్ట స్థితిలో నిలిచింది. రెండో రోజూ మిడిలార్డర్ మెరుపులతో భారీ స్కోర్ చేసిన టీమిండియా.. మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తీసుకుంది. ధ్రువ్ జురెల్(115 నాటౌట్), రిషభ్ పంత్(117) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌ను 5039 వద్ద డిక్లేర్ చేసిన గిల్ సేనకు బౌలర్ల విజృంభణ తోడైంది. ఆఖరి సెషన్‌లో శ్రీలంకను దెబ్బకొడుతూ ప్రసిధ్ కృష్ణ(1-1), మానవ్ సుతార్(1-6) చెరొక వికెట్ తీశారు. ఓపెనర్ లహిరు ఉడార(1)ను ప్రసిధ్ బోల్తా కొట్టించగా.. ప్రభాత జయసూర్య(2)ను ఎల్బీగా పెవిలియన్ పంపాడు మానవ్. దాంతో.. రెండోరోజు ఆట ముగిసే సరికి కమిల్ మిశారా (5 నాటౌట్) క్రీజులో ఉండగా 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది లంక. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు ఇంకా 495 పరుగులు వెనకబడి ఉంది.





**పంత్, జురెల్ దూకుడు**

ఓవర్‌నైట్ స్కోర్ 300/5తో రెండో రోజు ఆట ఆరంభించిన టీమిండియా.. ధ్రువ్ జురెల్(115 నాటౌట్) సెంచరీ, రిషభ్ పంత్(63) అర్ధ శతకంతో భారీ స్కోరందించారు. లంక బౌలర్లను విసిగెత్తించిన ఈ జోడీ.. శతక భాగస్వామ్యంతో విరుచుకుపడింది. ప్రత్యర్థి పేస్, స్పిన్ బౌలర్లపై పంత్ ఎదురుదాడికి దిగగా.. జురెల్ తన స్టయిల్లో దంచేశాడు.టీ బ్రేక్ అనంతరం.. వర్షంతో ఆట ఆలస్యంగా మొదలైనా.. జురెల్ టెస్టుల్లో రెండో సెంచరీ సాధించాడు. అతడి వంద కోసం ఎదురుచూసిన కోచ్ గౌతం గంభీర, కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. 504జ9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. లంక బౌలర్లలో ఫెర్నాండో నాలుగు వికెట్లు తీయగా.. జయసూర్య, నువాంత తలా రెండేసి వికెట్లు, లహిరు కుమార ఒక వికెట్‌తో రాణించారు.

## అత్యధిక పరుగుల వీరుడిగా పంత్..

**-ధోనీ 'ఆల్‌టైమ్ రికార్డు' బద్ధలు..!**



: భారత క్రికెటర్ రిషభ్ పంత్  మరో రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో తన విధ్వంసక ఆటతో అలరిస్తూ ఈమధ్యే వంద సిక్సర్ల క్లబ్‌లో చేరిన పంత్.. ఈసారి మహేంద్ర సింగ్ ధోనీ(మీా ణష్ట్రశీఅఱ)ని దాటేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన టీమిండియా వికెట్ కీపర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. కొలంబో టెస్టులో పంత్ ఈ ఫీట్ సాధించాడు.కొలంబో టెస్టులో తొలి రోజు రిటైర్డ్ హర్ట్ అయిన పంత్.. రెండో రోజు సరాన్ష్ జైన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చాడు. ధ్రువ్ జురెల్‌తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పంత్... ఈ క్రమంలోనే ధోనీ ఆల్‌టైమ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. టీమిండియా తరఫున అత్యధిక పరుగులు సాధించిన వికెట్ కీపర్‌గా అవతరించాడీ లెఫ్ట్ హ్యాండర్.ఇప్పటివరకూ మహీ భాయ్.. 2,496 పరుగులతో అగ్రస్థానంలో ఉండగా.. ఇప్పుడు రెండో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం పంత్ ఖాతాలో 2,501కి పైగా రన్స్ ఉన్నాయి. మాజీ వికెట్ కీపర్లు ఫరోఖ్ ఇంజనీర్(1,209), సయ్యద్ కీర్మాణి(1,109), కిరణ్ మోరే(901)లు ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.



హాట్ హాట్ గా రకుల్

# అల్లరి నరేష్ 'రంబా ఊర్వశి మేనక' ట్రైలర్ రిలీజ్..

## ఇంద్రలోకం నుంచి భూమిపైకి ముగ్గురు అప్సరసలు..




కామెడీ సినిమాలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన అల్లరి నరేష్ మరోసారి తనకు బాగా సూటయ్యే ఫుల్ లెంగ్త్ కామెడీ జానర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రంబా ఊర్వశి మేనక'. ఫాంటసీ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాపై ఆసక్తిని పెంచిన మేకర్స్.. తాజాగా ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. వినూత్నమైన కథాంశంతో పాటు అల్లరి నరేష్ మార్క్ కామెడీని జోడించిన ఈ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.'రంబా ఊర్వశి మేనక' కథ మొత్తం ఒక క్రేజీ ఫాంటసీ కాన్సెప్ట్ చుట్టూ తిరుగుతున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఇంద్రలోకానికి చెందిన ముగ్గురు అప్సరసలు రంభ, ఊర్వశి, మేనక అనూహ్యంగా భూమిపైకి వస్తారు. అంతేకాదు.. వారు నేరుగా హీరో ఇంటికే చేరి అక్కడే నివసించడం మొదలుపెడతారు. అల్లరి నరేష్ పోషిస్తున్న సూర్య పాత్ర మొదట వీరి రాకను తన అదృష్టంగా భావిస్తుంది. తన జీవితంలో ఉన్న అన్ని సమస్యలు ఇక తొలగిపోతాయని, తన తలరాత మారిపోతుందని సంతోషపడతాడు. కానీ కొద్దికాలానికే అసలు విషయం తెలిసి హీరో షాక్ అవుతాడు. రంభ, ఊర్వశి, మేనకలకు ఉన్న దివ్యశక్తులను స్వయంగా ఇంద్రుడే తొలగించినట్లు ట్రైలర్‌లో చూపించారు. ఈ సినిమాలో ఇంద్రుడి పాత్రను వెన్నెల కిషోర్ పోషిస్తున్నారు. సంప్రదాయంగా ఊహించే ఇంద్రుడి పాత్రకు భిన్నంగా, మోడ్రన్ టచ్‌తో కామెడీ పండించేలా వెన్నెల కిషోర్ పాత్రను డిజైన్ చేసినట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. ముగ్గురు దేవకన్యలు హీరో జీవితంలోకి రావడంతో అతడి కష్టాలు తగ్గకపోగా.. కొత్త సమస్యలు మరింత పెరుగుతాయి. వారి కారణంగా హీరో కుటుంబంలో గందరగోళం ఏర్పడటం, హీరో-హీరోయిన్ల మధ్య అపార్థాలు రావడం వంటి అంశాలతో వరుసగా హాస్యభరితమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. కొంతకాలంగా విభిన్నమైన కథలు, సీరియస్ పాత్రలు చేస్తున్న అల్లరి నరేష్‌ను మరోసారి పక్కా కామెడీ పాత్రలో చూడటం అభిమానులకు ప్రత్యేక ఆనందాన్ని ఇస్తోంది. ట్రైలర్‌లో ఆయన కామిక్ టైమింగ్, ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్, చిలిపి చేష్టలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఓజీ డైలాగ్‌ను అనుకరిస్తూ అల్లరి నరేష్ చేసే కామెడీ ట్రైలర్‌లో ప్రత్యేకంగా నిలిచింది. తనకు బాగా తెలిసిన ఎంటర్‌టైన్‌మెంట్ జోనర్‌లోకి అల్లరి నరేష్ తిరిగి రావడంతో ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి.రంభ, ఊర్వశి, మేనక పాత్రల్లో రాశి సింగ్, విష్ణుప్రియ, ప్రీషా సింగ్ నటిస్తున్నారు. దేవకన్యల పాత్రలకు తగ్గట్టుగా వీరు కనిపిస్తూ కథలో కీలకమైన హాస్యానికి కారణమవుతారని ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. మరోవైపు సురభి కథానాయికగా నటిస్తున్నారు. హీరో కుటుంబంలో ఈ ముగ్గురు అప్సరసల రాక ఎలాంటి కలకలం రేపింది? సూర్య తన సమస్యల నుంచి బయటపడ్డాడా? ఇంద్రుడు వీరిని ఎందుకు శిక్షించాడు? వంటి ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. వినోదభరితమైన ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతున్న 'రంబా ఊర్వశి మేనక' చిత్రం సెప్టెంబర్ 4న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఆసక్తికరమైన కాన్సెప్ట్, ముగ్గురు అప్సరసల హంగామా, వెన్నెల కిషోర్ ఇంద్రుడి పాత్ర, అల్లరి నరేష్ మార్క్ కామెడీతో ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందిస్తుందనే నమ్మకాన్ని ట్రైలర్ కలిగిస్తోంది.


# మధుబాలగా మారేందుకు?

బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ప్రకటించిన నాటినుంచీ.. మధుబాలగా మెప్పించే హీరోయిన్ ఎవరు? అనే ప్రశ్న బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ పాత్రలో ఫలానా హీరోయిన్ నటించనున్నదంటూ పలు హీరోయిన్ల పేర్లు కూడా వినిపించాయి. అయితే.. చివరకు మధుబాల పాత్రకు 'దురంధర్' బ్యూటీ సారా అర్జున్‌ని ఎంపిక చేసినట్టు సమాచారం.నటన, హావభావాలు, డ్యాన్స్ మూమెంట్స్, శరీరక భాష.. ఇలా అన్ని విషయాల్లోనూ మధుబాలను తలపించేందుకు సారా కఠినంగా శ్రమిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటున్నదట. సంజయ్‌లీలా భన్సాలీ సినిమాలు ఎంత గ్రాండియర్‌గా ఉంటాయో తెలిసిందే. ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తుండగా, జస్మీత్ కె.రీన్ దర్శకత్వం వహిస్తున్నారు.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ టైం..


## – గెట్ రెడీ అంటోన్న నాని టీం..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ . దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ తోపాటు టీజర్ సినిమాపై హైప్ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌పై ఇప్పటికే రెండు రిలీజ్ డేట్స్‌లో మార్పులు చేశారని తెలిసిందే. ఫైనల్‌గా సెప్టెంబర్ 24న 2026 గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదలకు ఇంకో నెల మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నాని టీం ఇక ప్రమోషనల్ ప్లాన్‌తో బిజీగా మారబోతుందన్న వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. కీర్తి సురేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సాంగ్ లాంచ్‌తో ప్రమోషనల్ ప్లాన్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానున్నఈ మూవీలో నాని నయా అవతార్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని రషెష్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. మొత్తానికి త్వరలోనే నాని టీం ప్రమోషన్స్ షురూ కాబోతున్నాయన్న వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు గురి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయిన ది ప్యారడైజ్ టీజర్లో మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా..? జనం కోసమా..? అంటూ సాగే సంభాషణలు.. మరోవైపు చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# రవితేజ 'ఇరుముడి' బాక్సాఫీస్ విధ్వంసం..

## ఉత్తర అమెరికాలో 1 మిలియన్ మార్క్ క్రాస్..!




మాస్ మహారాజా రవితేజ మరోసారి తన సత్తా చాటారు. ఆయన తాజా డివోషనల్ మాస్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ సినిమా.. కేవలం రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను పూర్తి చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఇక ఫస్ట్ వీకెండ్ పూర్తయ్యేసరికి ప్రపంచవ్యాప్తంగా రూ.80కోట్ల గ్రాస్ వసూలు చేసి రవితేజ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ వీకెండ్ గ్రాసర్‌గా నిలిచింది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలు థియేట్రికల్ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను చేరుకోవడానికి కొంత సమయం పడుతుంది. కానీ 'ఇరుముడి' మాత్రం అందుకు భిన్నంగా దూసుకెళ్లింది. ఈ సినిమాకు సుమారు రూ.20 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ ఉండగా.. కేవలం రెండు రోజుల్లోనే దాన్ని అధిగమించినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం.మాస్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీ ప్రేక్షకులు కూడా థియేటర్లకు తరలిరావడంతో సినిమా కలెక్షన్లు అనూహ్యంగా పెరిగాయి. ఫస్ట్ వీకెండ్ ముగిసే సమయానికి ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. ఆగస్టు 21న థియేటర్లలోకి వచ్చిన 'ఇరుముడి' శుక్రవారం నుంచి ఆదివారం వరకు అద్భుతమైన వసూళ్లను సాధించింది. దీంతో రవితేజ కెరీర్‌లోనే అత్యధిక వీకెండ్ గ్రాస్ సాధించిన చిత్రంగా 'ఇరుముడి' కొత్త రికార్డు సృష్టించినట్లు తెలుస్తోంది. సోమవారం కూడా బుకింగ్స్‌లో పెద్దగా డ్రాప్ కనిపించకపోవడం సినిమాకు కలిసొచ్చే అంశంగా మారింది. వీక్‌డేస్‌లోనూ టికెట్ బుకింగ్స్ స్ట్రాంగ్‌గా ఉండటంతో సినిమా లాంగ్ రన్‌లో మరిన్ని రికార్డులు అందుకునే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇండియాతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లోనూ 'ఇరుముడి' మంచి వసూళ్లను రాబడుతోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ సినిమా 1 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటినట్లు సమాచారం. దీంతో రవితేజ కెరీర్‌లోనే మొదటి మిలియన్ డాలర్ మూవీగా 'ఇరుముడి' నిలిచినట్లు తెలుస్తోంది. యూఎస్‌లో సినిమాకు వస్తున్న స్పందనతో మరిన్ని వసూళ్లు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. సినిమా మేనియాకు బుకింగ్స్ కూడా అద్దం పడుతున్నాయి. సోమవారం కూడా బుక్‌మైషోలో గంటకు వేల సంఖ్యలో టికెట్లు అమ్ముడవుతున్నట్లు సమాచారం. వీక్‌డేస్‌లో ఇలాంటి డిమాండ్ కొనసాగితే 'ఇరుముడి' త్వరలోనే మరో భారీ మైలురాయిని అందుకునే అవకాశం ఉంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com